Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

ఆదివారం, 03మే 2026 పేజీలు 4:

## కో ఆప్షన్ ఎన్నిక వాయిదా



3 లో




2 లో



## నెలవేరని సింగరేణి కార్మికుల సొంతింటి కళ

2 లో




2 లో

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం, 03 మే, 2026

# నెరవేరని సొంతింటి కళ..

మొదటిపేజీ తరువాయి



తగిన గౌరవం ఇవ్వాల్సిన చోట, మాటలతో మాయ చేసి కాలయాపన చేయడం ఒక పద్ధతిగా మారింది. ఫలితంగా, సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సొంతింటి కల, హామీల కాగితాల్లోనే మిగిలిపోయి, కార్మికుల నమ్మకాన్ని రోజురోజుకీ దెబ్బతీస్తోంది.

**సొంతింటి కల నెరవేరేది ఎన్నడు?**

ఈ పరిస్థితుల్లో ఒక ప్రశ్న ప్రతి కార్మికుడి హృదయంలో మార్మోగుతోంది --“మన సొంతింటి కల నెరవేరేది ఎన్నడు?”కార్మికుల చెమటతో దేశం నడుస్తోంది...వారి శ్రమతో వెలుగులు వెలుగుతున్నాయి...అయితే ఆ వెలుగులో వారి జీవితం ఎందుకు చీకటిలోనే మిగిలిపోవాలి?ఇప్పటికైనా పాలకులు స్పందించి, సింగరేణి కార్మికుల సొంతింటి కలను నిజం చేయాలని కోరుతున్నారు. ఎందుకంటే ఇది కేవలం ఒక ఇల్లు కాదు...ఒక కార్మికుడి గౌరవం, అతని జీవితానికి నిలువెత్తు సాక్ష్యం.

# నీట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట చర్యలు: సీపీ గౌష్ ఆలం



మొదటిపేజీ తరువాయి

**కరీంనగర్** ప్రజాతీర్పు:
ఆదివారం జరగనున్న నీట్ (చీజుజు) ప్రవేశ పరీక్షను పురస్కరించుకుని, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, అస్త్ర కన్వెన్షన్ హాల్‌లో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, విద్యార్థులు ప్రశాంతంగా పరీక్ష రాసేలా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలి. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిరంతరం నిఘా ఉంచాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా ఉండటం నిషిద్ధమని స్పష్టం చేశారు. పరీక్షా సమయంలో కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మరియు ఇంటర్నెట్ కేఫ్లను తప్పనిసరిగా మూసివేయించాలని ఆదేశించారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. కేంద్రాల వద్ద వాహనాల రద్దీ లేకుండా చూడాలన్నారు విద్యాశాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఎన్.టి.ఎ (చీూూ) నిబంధనల ప్రకారం అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించాలని సూచించారు. భవిష్యత్తుకు కీలకమైన నీట్ పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడమే మన బాధ్యత. ఎవరైనా అల్లరి మూకలు పరీక్షకు ఆటంకం కలిగించినా లేదా అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారుఈ సమావేశంలో ఏసీపీలు, సీఐలు మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

- **శాఖల వారీగా సమస్యల పరిష్కారం**
- **ప్రభుత్వ పథకాలపై పర్యవేక్షణ**
- **అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా పకడ్బందీ చర్యలులి నియోజకవర్గస్థాయి సమావేశంలో**
- **కలెక్టర్ చిత్ర మిశ్రా**



**కరీంనగర్** ప్రజాతీర్పు:
పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని.. అందులో భాగంగా శాఖల వారీగా సమస్యలు పరిష్కరిస్తూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ చిత్రమిశ్రా పేర్కొన్నారు. శనివారం గంగాధర మండలం పాపాయ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా చొప్పదండి నియోజకవర్గం స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్, నియోజకవర్గస్థాయి క్లస్టర్ ఆఫీసర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డిఓ మహేశ్వర్, వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. స్త్రీ శిశు సంక్షేమం, స్థానిక సంస్థలు, ఇందిరమ్మ ఇల్లు, ప్రజావాణి సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. జిల్లా, మండల, గ్రామస్థాయి భారీగా దరఖాస్తులు పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ అధికారులంతా సమన్వయంతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ప్రభుత్వ పథకాలు పొందిన, పొందుతున్న లబ్ధిదారుల వివరాలు వివరించారు. రైతు బీమా, కళ్యాణి లక్ష్మి, రైతు భరోసా, మహాలక్ష్మి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చేయూత పెన్షన్లు , అంగన్వాడి కేంద్రాల సేవలు, ఆయిల్ ఫామ్ సాగు వివరాలు వివరించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూపార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నట్లు వివరించారు. గతంలో రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం ఇచ్చేవారని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్నబియ్యం ఇస్తూ పేదల కడుపు నింపుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆర్టీసీ బస్సు, గృహలక్ష్మి, అర్హులకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డుల జారీ, తదితర పథకాలు.. త్వరలో ప్రవేశ పెట్టే పథకాలను వివరించారుగత ప్రభుత్వం వరి వేసుకుంటే ఉరేనని చెప్పిందని.. సన్న రకాలకు 500 బోనస్ ఇస్తూ రైతులకు అండగా ఉంటున్నామని వివరించారు. దేశంలో ఎక్కడలేని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేశామని.. విద్యారంగాన్ని తీర్చిదిద్దేందుకు నియోజకవర్గానికి ఒక రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. నాడు వైయస్ రాజశేఖర్ రెడ్డి జేఎన్టీయూ ఇస్తే.. నేడు మరిన్ని వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.

**నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేస్తాం**

నియోజకవర్గంలోని ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల పాదాలు కడుగుతానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. నారాయణపూర్ ప్రాజెక్టు పూర్తయితే చొప్పదండితోపాటు వేములవాడ నియోజకవర్గాలకు సాగునీటి కష్టాలు తప్పుతాయన్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టు భూసేకరణకు 23.5 కోట్లు మంజూరు చేశారని.. మరో 20 కోట్లు త్వరలో విడుదల అవుతాయని పేర్కొన్నారు.వచ్చే ఐదేళ్లలో నియోజకవర్గానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తానని అన్నారు. అవినీతికి ఆస్కారం లేకుండా పాలన చేస్తున్నట్లు వివరించారు చొప్పదండి ప్రజలు మాకు దేవుళ్లతో సమానమని నన్ను గెలిపించినందుకు చివరి రక్తపు బొట్టు వరకు ప్రజాసేవ చేస్తానని పేర్కొన్నారు.

**కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది రావద్దు..**

కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని.. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్, ఇతర అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో కేంద్రాలను తనిఖీ చేసి వాస్తవాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. తాను కూడా కేంద్రాలను తనిఖీ చేస్తానని.. గత ప్రభుత్వంలో మాదిరి ఇష్టానుసారం తూకంలో కోతలు విధించొద్దని ఆదేశించారు.

**సర్పంచులు ఊరి అభివృద్ధి పై దృష్టి సారించండి.**

ఎన్నికల వరకే రాజకీయాలు చేయాలని.. ఎన్నికల తరువాత ఊరి అభివృద్ధి పై దృష్టి సారించాలని నూతన సర్పంచులకు సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు

Bhavani Publication Trust
https://prajatheerpudaily.com
ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
ఆదివారం, 03 మే, 2026

# కో ఆప్షన్ ఎన్నిక వాయిదా

**పారదర్శకతతో ఎన్నిక నిర్వహణ..మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్**



జమ్మికుంట ప్రజాతీర్పు:

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో శనివారం నిర్వహించవలసిన కోఆప్షన్ ఎన్నికను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నుండి కో ఆప్షన్ పోటీకి వచ్చిన అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల ప్రజాసేవ పట్ల నిబద్ధత కలిగి ఉండడంతో పాటు వారి అనుభవాన్ని పరిగణలోనికి తీసుకొని సామాజిక సమతుల్యత పాటించవలసిన అవసరం ఉందన్నారు. అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించే విధంగా విధంగా ఉండాలని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ నుండి 19 మంది అభ్యర్థులు ఉండడం వల్ల ఎన్నిక ప్రక్రియలో కీలకమైన ఎ పిక్ ధ్రువీకరణను సక్రమంగా పారదర్శకంగా నిర్వహించడం కోసం సమయం తీసుకోవాల్సి వచ్చింది అన్నారు. ఎన్నిక ప్రక్రియలో ఎలాంటి సందేహాలకు తావివ్వకుండా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తోపాటు సీనియర్ నాయకులతో చర్చించి వారి సలహాలు సూచనలు తీసుకొని తుది నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. స్థానికంగా పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు పాలకవర్గం మీద ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం ప్రధాన లక్ష్మన్నారు. పూర్తిస్థాయిలో పరిశీలన చేసి కో ఆప్షన్ ఎన్నికను పారదర్శకతతో నిర్వహిస్తామని చైర్మన్ ప్రశాంత్ కుమార్ తెలిపారు...



## బోర్నపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయికల్, ప్రజాతీర్పు:

మండలంలోని బోర్నపల్లి గ్రామంలో భూపతిపూర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడిపెల్లి రాజవ్వ (ఆంజనేయులు), ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఉప్పు లక్ష్మన్, రాగుల సత్యం, సత్యభామ, చెరువు చైర్మన్ గుర్రం రాజేశం, వీడీసీ చైర్మన్ కొంతం రవీందర్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, ప్రవీణ్ రావు, పెంద్రం రాజు, నరేందర్, శంకర్, రాజారెడ్డి, రవి, శ్రీకాంత్, హన్మంత్, సీఈఓ తదితరులు పాల్గొన్నారు. రైతులకు మద్దతు ధర కల్పిస్తూ, సౌకర్యవంతంగా ధాన్యం విక్రయించేలా కొనుగోలు కేంద్రం ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## ధావన్‌పల్లి రూట్‌లో ఆర్టీసీ బస్సు పునఃప్రారంభం




రాయికల్, ప్రజాతీర్పు:

జగిత్యాల నుంచి రాయికల్ మీదుగా ధావన్‌పల్లి వరకు ఆర్టీసీ అధికారుల సహకారంతో బస్సు సర్వీసును శనివారం పునఃప్రారంభించారు. ఎన్నో సంవత్సరాల క్రితం నిలిచిపోయిన ఈ బస్సు సేవలు తిరిగి ప్రారంభం కావడంతో వస్తాపూర్, ధర్మాజీపేట, ధావన్‌పల్లి, కట్కాపూర్, కైరిగూడెం, హోలియా నాయక్ తండా, తట్లవాయి గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కట్కాపూర్ గ్రామంలో మహిళలు, గ్రామస్తులు కలిసి పడాల పూర్ణిమ తిరుపతి (సర్పంచ్, మాజీ ఎంపీపీ) ఆధ్వర్యంలో బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. బస్సు సర్వీసు పునఃప్రారంభానికి సహకరించిన ఆర్టీసీ అధికారులకు పడాల పూర్ణిమ తిరుపతి తో పాటు ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు

**- మాధవి వెంకటేశ్వరరావు సేవలకు ప్రశంసలు**

ప్రజాతీర్పు: ముస్తాబాద్



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం వంగపెల్లి పెద్దరాజు రేణుక ల కూతురు వంగపల్లి స్రవంతి వివాహం బాలకిషన్ ల వివాహానికి శ్రీ చిట్టినేని మాధవి వెంకటేశ్వరరావు పుస్తె మట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమం గూడెం మాజీ సర్పంచ్ అవునూర్ ఎల్లయ్య బంధువుల సమక్షంలో జరిగింది. ఈ సందర్భంగా మాధవి వెంకటేశ్వరరావు గారి సేవలను గ్రామస్థులు ప్రశంసించారు. గతంలో కూడా ఆమె ముస్తాబాద్ మండలంలో అనేక నిరుపేద కుటుంబాలకు పుస్తె మట్టెలు అందజేయడంతో పాటు, గ్రామపంచాయతీ సిబ్బందికి మరియు ఆశా వర్కర్లకు బట్టలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సహాయం చేస్తూ ముందుకు వస్తున్న ఆమె పెద్దమనసును కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యాసాగర్ రావు , గూడెం గ్రామ సర్పంచ్ తాటిపల్లి శంకర్, ఉప సర్పంచ్ దగ్గు భవిత--నవీన్ , మాజీ ప్రజాప్రతినిధులు చిట్టినేని శ్రీనివాసరావు ,లక్ష్మీపతి, వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన ఎన్యుమరేటర్స్ కు శిక్షణ



ప్రజాతీర్పు:చిగురుమామిడి

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనగణన 2027 మొదటి దశ (హౌస్ లిస్టింగ్ జనగణన) మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో భాగంగా శనివారం ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ లకు శిక్షణ కార్యక్రమం మండల ఛార్జ్ ఆఫీసర్,తహసీల్దార్ ముద్దసాని రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు సెన్సెస్ ఆఫీసర్ వి కిషన్ రావు,జిల్లా సెన్సెస్ కోఆర్డినేటర్ తిరుపతి పాల్గొన్నారు అలాగే సూపర్వైజర్ లకు ఎన్యుమరేటర్స్ కి సెన్సెస్ ప్రక్రియ లో భాగంగా ఎదురయ్యే సమస్యలను వాటిని పరిష్కరించే విధానాలని కూలకషంగా , విపులంగా వివరించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం లో ఫీల్డ్ ట్రైనర్లు జీ.చంద్రశేఖర్,టి భూపతి ఎంఫిఎస్ఓ మహేందర్,ఏనుమరేటర్స్, సూపర్వైజర్స్ పాల్గొన్నారు

## జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున స్వామి.

జమ్మికుంట; ప్రజాతీర్పు:




రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన కమిషనర్‌ల బదిలలో శని వారం నూతనంగా బదిలీపై వచ్చిన గుట్టల మల్లికార్జున స్వామి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, జె.ఏ.ఓ రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, టిపిబివో దీపిక, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్ళిన కమిషనర్ కు వీడ్కోలు..

జమ్మికుంట ,ప్రజాతీర్పు:

జమ్మికుంట : గత రెండు సంవత్సరాలుగా జమ్మికుంట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ను మున్సిపల్ అధికారులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి, వీడ్కోలు పలికారు. కమిషనర్ మహమ్మద్ అయాజ్ గత రెండు సంవత్సరాల కాలంలో జమ్మికుంట పట్టణాన్ని అన్ని రంగాలలో ముందుంచి జమ్మికుంట పట్టణ పేరును రాష్ట్రంలో పరిచయం చేసిన వ్యక్తి అని మున్సిపల్ అధికారులు కొనియాడారు. పట్టణంలో ఇంటి పన్ను వసూళ్లలో రెండు పర్యాయాలు రాష్ట్ర స్థాయిలో మొదటి వరుసలో నిలిపిన వ్యక్తి అని వారు అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు శాలువాలతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జె. ఏ. వో రాజశేఖర్ రెడ్డి, టిపివో శ్రీధర్, టిపిఎస్ రాజ్ కుమార్, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, శ్రీనివాస్ లతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంగపుత్ర గుండ్ల సంఘం అధ్యక్షునిగా సుంకేట విజయ్

మెట్ పల్లి ప్రజాతీర్పు:

మెట్ పల్లి గంగపుత్ర గుండ్ల సంఘం అధ్యక్షునిగా సుంకేటి విజయ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గంగపుత్ర కుల సంఘ సభ్యులు వారితో పాటు సంఘం యొక్క కార్యవర్గాని ఎన్నుకోవడం జరిగిందిగౌరవ అధ్యక్షులు :- సుంకేటి గంగాధర్, వాల్గొట్ విజయభాస్కర్, ఆర్మూర్ నరసయ్య,సుంకేటి రమేష్అధ్యక్షుడు :- సుంకేటి విజయ్ ఉపాధ్యక్షులు:-వాల్గోట్ మహేష్ ప్రధానకార్యదర్శి:-సుంకేటిధర్మరాజుకార్యదర్శి:- వల్గోట్ కమలాకర్ కోశాధికారి :- సుంకేటి గణేష్ కార్యవర్గ సభ్యులు:- ఆర్మూర్ గంగాధర్ ఆర్మూర్ అనిల్ వాల్గోట్ సోమేశ్వర్ అర్మూర్ల నరేష్ ఆర్మూర్ గిరిధర్ లను ఎన్నుకోవడం జరిగింది సంఘం యొక్క అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని ఈ కార్యవర్గం తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు అర్మూర్(ఘ్రు) నరసయ్య,వాల్గొట్ గంగాధర్ చిట్యాల అశోక్ వాల్గొట్ కృష్ణ ప్రసాద్ చిట్యాల రాణ ప్రతాప్ ఆర్మూర్ రవి వాల్గొట్ మహేష్ సుంకేటి నితిన్ చిట్యాల అరుణ్ అర్మూర్ అరుణ్ వాల్గోట్ రాహుల్ వాల్గొట్ నితిన్ వాల్గొట్ నవీన్ తదితరులు పాల్గొన్నారు

Bhavani Publication Trust
ప్రజాతీర్పు
The people's Verdict
ఆదివారం, 03 మే, 2026

# దుంపేట జాతరలో ప్లాస్టిక్ భూతం

మొదటిపేజీ తరువాయి

- ప్లాస్టిక్ నిషేధం కాగితాలకే పరిమితం!
- ప్లాస్టిక్ నిషేధం ఎక్కడ?
- దుంపేట జాతర ఏర్పాట్లపై విమర్శల వెల్లువ
- ఎక్కడ చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే!
- ప్రజారోగ్యాన్ని పట్టించుకోని జాతర నిర్వాహకులు,ప్రజాప్రతినిధులు..
- దుంపేటలో అస్తవ్యస్త దృశ్యాలు
- సదుపాయాలు సరిగా లేక భక్తుల ఇబ్బందులు!



**కథలాపూర్ ,** ప్రజాతీర్పు:





మండలంలోని దుంపేట గ్రామంలో శుక్రవారం జరిగిన జాతర ఏర్పాట్లు తీవ్ర విమ ర్శలకు దారితీసింది. గ్రామాల్లో ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉందంటూ గ్రామ పంచాయతీలు చేసిన తీర్మానాలు ఇప్పుడు కాగితాలకే పరిమితమా అనేలా!... దుంపేట జాతరలో భోజనాల వద్ద భక్తులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు ఉదా హరణ నిలుస్తున్నాయి. ఇటీవల జరిగిన గంభీర్పూర్, తండ్రియాల, పెగ్గెర్ల, సిరికొండ, దూలూరు, బొమ్మెన గ్రామాల్లో ప్లాస్టిక్ ను నిషేధించి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు ఏర్పాటు చేసి భోజనాలు ఏర్పాటు చేశారు. కానీ ఇందుకు విరుద్ధంగా దుంపేట జాతరలో మాత్రం ప్రజారోగ్యం దెబ్బతీసేలా భోజనాల వద్ద భారీగా ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వినియోగించడం వివాదాస్పదంగా మారింది. జాతర ప్రాంగణం అంతా ఎక్కడికక్కడ తిని పడేసిన ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు పేరుకుపోవడంతో భోజనాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. చెత్త నిర్వహణలో పూర్తిగా విఫలమైన నిర్వాహకుల నిర్లక్ష్యంపై ప్రజా సంఘాలు మండి పడుతున్నాయి. "ఒకవైపు ప్లాస్టిక్ నిషేధం అంటూ ప్రజలకు జరి మానాలు విధిస్తారు.. మరోవైపు జాతరలో మాత్రం అధికారుల కళ్లముందే ప్లాస్టిక్ వాడకం సాగుతోంది" అంటూ ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా త్రాగునీరు ఏర్పాట్లు ఉన్నప్పటికీ పారిశుద్ధ్యం, చెత్త సేకరణ వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా సరిగా లేకపోవడంతో జాతరకు వచ్చిన భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. "పర్యావరణ పరిరక్షణ, స్వచ్ఛ గ్రామం పేరుతో ప్రచారం చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఎందుకు మౌనం వహిస్తున్నారు?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే విధంగా జాతర ఏర్పాట్లు ఉన్నాయని ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామంలో వెంటనే ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపివేసే చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి

# బాలల భవిత.. అభివృద్ధికి భరోసా

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్..**

వేములవాడ ప్రజాతీర్పు:



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా బాలల భద్రత.. డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా బాల భరోసాపై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో అవగాహన కార్యక్రమం బాలల పాలల భవిత అభివృద్ధికి ప్రభుత్వం వివిధ పథకాలు, కార్యక్రమాలు అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బాలల భద్రత, డ్రగ్స్ రహిత తెలంగాణ వారోత్సవాల సందర్భంగా లిబాల భరోసాలి పై వేములవాడ ఏరియా ఆసుపత్రిలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని మహిళా, శిశు, దివ్యాంగులు వయో వృద్ధుల సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ఆద్వర్యంలో నిర్వహించగా, ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డీఈఐసీ కేంద్రంలో 85 మంది పిల్లలకు చికిత్స అందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో పిల్లలకు చికిత్స అందిస్తుండగా, ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ పరిశీలించి.. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. లిప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ లు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. పోలీస్ శాఖ, రవాణా శాఖ ఆద్వర్యంలో లిఅరైవ్.. అలైవ్లి కింద రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారని గుర్తు చేశారు. ఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు సమస్య, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. వేములవాడ ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. సేవలను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్రబాబు, డీఐఓ నాగేంద్రబాబు, వైద్యులు సంపత్ కుమార్, దివ్య, నయీమా, డిప్యూటీ డెమో రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై వ్యతిరేక అవగాహన సదస్సు

మేడిపల్లి / భీమారం,ప్రజాతీర్పు:

మాచాపూర్ గ్రామంలో ప్రజాపాలన–ప్రగతిప్రణాళికలో, పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మేడిపల్లి ఎస్సై శ్రీధర్ రెడ్డి మాదకద్రవ్యాలపై వ్యతిరేక అవగాహన సదస్సు ఏర్పాటు చేశాడు. ఈ సదస్సు లో యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా ఉండాలని, సైబర్ మోసాల గురించి, రోడ్డు భద్రత గురించి, ట్రాఫిక్ నియమాల గురించి, దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అద్భుత ఫలితాలు



## సాధించిన విద్యార్థులకు సన్మానం

మేడిపల్లి / భీమారం, ప్రజాతీర్పు:

కట్లకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో 100% ఉత్తీర్ణత సాధించగా, మొదటి మూడు స్థానాలు సాధించిన విద్యార్థులు ప్రథమ స్థానంమీసాల శివ శరణ్య--561/600, ద్వితీయ స్థానం ఏలేటి అనన్య రెడ్డి-- 559/600, తృతీయ స్థానం నూతిపెల్లి రిత్విక్ --550/600, ప్రధానోపాధ్యాయుడు హనుమాన్ సాగర్ లకు, కట్లకుంట గ్రామ సర్పంచ్ సుమలత–రంజిత్ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలంధర్ రెడ్డి, కార్యదర్శి ఆదిరెడ్డి, కారోబార్ ఆనందం, ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మే డే సంబరాలు




వేములవాడ ప్రజాతీర్పు:

వేములవాడల పట్టణంలో మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ఈ రోజు వేములవాడ పట్టణ మున్సిపల్ కార్మిక సిబ్బంది. ఆధ్వర్యంలో జరిగిన మే డే సమావేశానికి హాజరైన శేఖర్ సేనాపతి మున్సిపల్ కార్మిక సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి వారితో సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి జిల్లా సీఐటీయూ కార్మిక సంఘం నేత గుర్రం అశోక్ గారిని శాలువాతో సన్మానించి, వారు మాట్లాడుతూ తమ శ్రమతో ప్రపంచాన్ని నిర్మించి ప్రపంచ పురోగతిలో భాగస్వామ్యం మన కార్మిక సోదరుల హక్కులకు ప్రభుత్వం కృషి చేయాలని అన్ని విధాలుగా వారికి అందరూ అండగా నిలవాలని శేఖర్ సేనపతి తెలియజేశారు. ఈ సందర్భంలో శేఖర్ సేనాపతి వెంట ఫౌండేషన్ నియోజకవర్గం అధ్యక్షులు ఎండి కలీం పట్టణ ఇన్చార్జి ఎండి యాసిన్, కార్యవర్గ సభ్యులు తర్రే విష్ణు తదితరులు మున్సిపల్ సంఘ నేతలు పరిశుద్య శ్రామికులు ఉన్నారు